క్లుప్తంగా

ఎంబీబీఎస్‌లో సీటు


లీమా

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన కుంబాల లీమాకు నీట్‌లో 5080 ర్యాంక్ రాగా, ప్రభుత్వం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో లీమాకు ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. ఈ సందర్భంగా లీమాను గ్రామస్తులు అభినందించారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

రాయికల్: మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన కొండ రవి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. రవితో కలిసి 2000 సంవత్సరంలో చదివిన పదో తరగతి విద్యార్థులు బాధిత కుటుంబానికి కుటంబానికి రూ.26 వేల నగదు, వంటసామాగ్రిని అందజేశారు.

సన్మానం



కోరుట్ల రూరల్: మున్సిపల్ పరిధిలోని యెఖీన్‌పూర్‌లో స్వేచ్ఛా సాహిత్య సామాజిక సేవాసంస్థ ఆధ్వర్యంలో అవార్డులు పొందిన ప్రభుత్వ ఉద్యోగులను సన్మానించారు. రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాడిగా అవార్డు పొందిన అంబటి వెంకట్రాజం, జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు గంగుల నరేశం, చిట్యాల శ్రీనివాస్, జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్‌ను సన్మానించారు. సేవాసంస్థ అధ్యక్షుడు రాస భూమయ్య, మాజీ వైస్ ఎంపీపీ కాశిరెడ్డి మోహన్ రెడ్డి, విశ్వరత్న యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మోతెలో వరాహ జయంతి


పాల్గొన్న నాయకులు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామంలో హిందువాహిని ఆధ్వర్యంలో ఆదివారం వరాహ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వద్దిపర్తి సంతోష చార్యులు వరాహ జయంతి విశిష్టతను వివరించారు. అలాగే హిందూ సమాజం ఐక్యత దేశభక్తిపై వివరించారు. కార్యక్రమంలో హిందూ వాహిని ప్రాంత సంపర్క్ సహ ప్రముఖ్ వేముల సంతోష్, నాయకులు రాజన్న, బగవంతం, లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

'పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధచూపాలి'

సారంగాపూర్: గ్రామీణ ప్రజలు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని శ్రీ అక్షర పిల్లల ఆస్పత్రి వైద్యుడు పూర్ణచందర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని రంగపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బెక్కం జమున, ఎంపీటీసీ విమల, ఉపసర్పంచ్ రవి పాల్గొన్నారు.

నవరాత్రోత్సవాలకు మండపాలు సిద్ధం


గణపతిని తీసుకెళ్తున్న నిర్వాహకులు

పెగడపల్లి: మండలంలో నవరాత్రోత్సవాలకు మండపాలు సిద్ధం చేశారు. మండలంలోని 23 గ్రామాలు, 8 శివారు గ్రామాలు న్నాయి. యువకులు రంగు రంగుల విద్యుద్దీపాలతో మండపాలను అలంకరించారు. కుల సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు వినాయకులను ప్రతిష్ఠించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. మండలంలో సుమారు రూ. 4 లక్షల వరకు విగ్రహాల కొనుగోలు కోసం వెచ్చించగా ఒక్కో మండపానికి అలంకరించేందుకు రూ. 15 నుంచి 50 వేల వరకు ఖర్చు చేశారు.

ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

వినాయక మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఎస్సై సతీశ్ పేర్కొన్నారు.. పండుగను వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని, ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా శాంతియుతంగా నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని సూచించారు. పోలీసు శాఖ అనుమతితో పాటు, విద్యుత్ శాఖ అనుమతి కూడా తీసుకోవాలని ఎస్సై తెలిపారు.


ధర్మపురి: మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్‌పర్సన్


కథలాపూర్‌లో జెండా వందనం చేస్తున్న తుల ఉమ, బీజేపీ నాయకులు

జెండావిష్కరణ

ధర్మపురి/జగిత్యాల క్రైం/ పెగడపల్లి/ కథలాపూర్/మల్లాపూర్/మెట్‌పల్లి రూరల్/ ఇబ్రహీంపట్నం / మెట్‌పల్లి/ రాయికల్/మల్యాల : జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గవ్యాప్తంగా ఆదివారం జాతీయ సమైక్యతా, తెలంగాణ విమోచన, విలీన దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో జెండాలు ఆవిష్కరించారు. పలు పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


కోరుట్ల: మున్సిపల్ కార్యాలయంలో..


జగిత్యాలజోన్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకుడు తిరుపతిరెడ్డి


మల్లాపూర్: తహసీల్దార్ కార్యాలయంలో


ధర్మపురి : బీజేపీ ఆధ్వర్యంలో..


పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో..

ఘనంగా విశ్వకర్మ జయంతి

జగిత్యాలటౌన్: పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి అలయం, స్వర్ణకార సంఘంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ హాజరై మాట్లాఆరు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. విశ్వకర్మలకు జిల్లా కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన 10 గుంటల స్థల పత్రాలను అందజేశారు. స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. బీసీ కులవృత్తుల ప్రోత్సాహకంలో విశ్వకర్మలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. బల్దియా చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నదానం..

విశ్వకర్మ జయంతి సందర్భంగా పట్టణంలోని టవర్ సర్కిల్‌లో స్వర్ణ రజత రత్నాభరణ వర్కక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, బల్దియా మాజీ చైర్మన్ భోగ శ్రావణి ప్రారంభించారు.

విశ్వకర్మ సేవాసంఘం ఆధ్వర్యంలో

సారంగాపూర్: బీర్‌పూర్ మండలకేంద్రంలోని లక్ష్మీ నృసింహస్వామి ఆలయ కల్యాణ మండపంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ సేవాసంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్ : మండలకేంద్రంతో పాటు చిట్టాపూర్, సిరిపూర్, రేగుంట, ముత్యంపేట గ్రామాల్లో ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సంకోజి రాజేందర్, బెజ్జారపు శ్రీనివాస్, శ్రీనివాస్, రమేశ్, మానాల శ్రీనివాస్, తిరుపతి, శ్రీనివాస్, వెంకటస్వామి, విజయ్‌కుమార్, నారాయణ, రాజేశం పాల్గొన్నారు.


కథలాపూర్‌లో విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న నాయకులు

కథలాపూర్‌లో

కథలాపూర్: : మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాయికల్‌లో..

రాయికల్: పట్టణంతో పాటు, మండలంలోని కుమ్మరిపల్లిల్లో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాయికల్‌లో విశ్వబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, వైస్ చైర్మన్ రమాదేవి, కౌన్సిలర్లు మ హేందర్, కో–ఆప్షన్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

వెల్గటూర్‌లో..

వెల్గటూర్ : మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు సంకోజు తిరుమల్, సంఘ నాయకులు ప్రభాకర్, పురుషోత్తం, రమేశ్, సంతోష్, సురేశ్, సీతయ్య, నందయ్య, రాజమౌళి, నరసింహచారి, శంకరయ్య, చారి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

కోరుట్ల రూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 230 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ చైతన్య, రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ సిరిసిల్ల కృష్ణ వేణు, జిల్లా గ్రంథాలయ కమిటీ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేశ్‌గౌడ్, వైద్యులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు

గొల్లపల్లి : ధర్మపురిలో ఈనెల 3,4 తేదీల్లో జరిగిన ఎస్‌జీఎఫ్. క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన గురుకుల పాఠశాల విద్యార్థులకు దొంతాపూర్ సర్పంచ్ రాంచందర్ రావు, మగ్గిడి సర్పంచ్ డీ.శ్రీనివాస్, దొంతాపూర్ ఎంపీటీసీ గణపతి, ఉపసర్పంచ్ మల్లయ్య సహకారంతో రూ.20 వేల విలువ గల క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి, ఉపాధ్యాయులు, పీఈటీ సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'విజయభేరి' కి తరలిన కాంగ్రెస్ నాయకులు


ఇబ్రహీంపట్నం : సభకు తరలుతున్న నాయకులు


పెగడపల్లి : హైదరాబాద్ తరలుతున్న కాంగ్రెస్ శ్రేణులు

పెగడపల్లి: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరి సభకు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లినట్లు పార్టీ సీనియర్ నాయకుడు గజ్జల స్వామి తెలిపారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి సుమారు 1500 మంది కార్యకర్తలను తరలినట్ల ఆయన పేర్కొన్నారు.

ఇబ్రహీంపట్నం : తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి సభకు కోరుట్ల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. టీపీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్‌మెన్ మండల అధ్యక్షుడు మగ్గిడి నందం, కాంగ్రెస్ నాయకులు దీపక్‌రాజ్, బైండ్ల శ్రీకాంత్, సాగర్, కనక దినేశ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ నుంచి..

మల్లాపూర్ : మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున విజయభేరి సభకు తరలివెళ్లారు.

వెల్గటూర్ : తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభకు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, గొల్లపల్లి సంతోష్, అయితరవేణి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు నివాళి



కొండగట్టు: ఇటీవల మృతి చెందిన హెడ్‌కానిస్టేబుల్ ఆంజనేయులుకు బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. నాయకులు కోత్తూరి స్వామి, పులి వెంకటేశ్, నసీరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే మోదీ లక్ష్యం


అలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు


మోదీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

జగిత్యాల టౌన్/ కోరుట్ల/ కోరుట్ల రూరల్/ మెట్‌పల్లి/ మెట్‌పల్లి రూరల్: ప్రధాని నరేంద్రమోదీ ప్రజల మనస్సులో దేశ సేవకుడిగా నిలిచిపోయారని, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను ఆయా మండలాల్లో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమావేశమైన పూర్వ విద్యార్థులు

రాయికల్: పట్టణంలోని జెడ్పీ పాఠశాలలో చదివిన 1987–88వ బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదివిన అప్పటి రోజులను గుర్తుచేసుకున్నారు. రోజంతా ఉత్సాహంగా గడిపారు.

దివ్యాంగులకు అండగా సీఎం కేసీఆర్

- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్: దివ్యాంగులకు సీఎం కేసీఆర్ అండగా ఉన్నారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని గుడేటిరెడ్డి సంఘం భవనంలో మండల దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డిగ్రీ సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు త్రీవిల్ స్కూటర్లు అందజేస్తున్నామన్నారు. అంతేకాకుండా గృహలక్ష్మి డబుల్ బెడ్‌రూంల కేటాయింపులో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామన్నారు. అనంతరం దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్ చైర్మన్ రమాదేవి, సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ రాణి, దివ్యాంగుల ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు హర్షద్‌ఖాన్, మండల అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షుడు మహేశ్, కోశాధికారి గంగాధర్, పట్టణ అధ్యక్షుడు రాజిరెడ్డి, గౌరవాధ్యక్షుడు మోహన్, నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జగిత్యాలటౌన్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ తెలిపారు. అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణపై సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం రూపొందించిన పోస్టర్‌ను క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం హరిత హారం కింద మొక్కలు నాటుతుందన్నారు. కార్యక్రమంలో బల్దియా చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్, డీఈ రాజేశ్వర్, కౌన్సిలర్లు, స్థానికులు పాల్గొన్నారు.

జగిత్యాల: క్లీన్ అండ్ గ్రీన్ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఖిలాలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. పచ్చదనం, పరిశుభ్రత అందరి బాధ్యతగా భావించాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. అనంతరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ అనిల్, డీఈ రాజేశ్వర్ పాల్గొన్నారు.

మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలి


మల్లాపూర్‌లో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న కనుక సంజీవ్



రాయికల్: మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న చైర్మన్

మల్లాపూర్ : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంతో పాటు రత్నాపూర్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వంద మట్టి విగ్రహాలు అందజేసినట్లు తెలిపారు. లయన్స్‌క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ దేవ మల్లయ్య, రీజనల్ సెక్రటరీ రుద్ర రాంప్రసాద్, మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రమేశ్, లయన్స్‌క్లబ్ సభ్యులు రాజేశ్వర్, సురేశ్ రెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

సాతారంలో..

మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని జై గణేశా భక్త సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు రాజేశ్ అన్నారు. మండలంలోని సాతారంలో జై గణేశా భక్త సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జై గణేశా భక్త సమితి జిల్లా అధ్యక్షుడు మారంపెల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు గణపతి విష్ణువర్ధన్ రాజ్, బడె బాలు, సుద్దాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : పర్యావరణ పరిరక్షించాలనే అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏటా మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు అక్షయ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. సర్పంచ్ నేమూరి లత, అక్షయ సేవాసంస్థ ప్రధాన కార్యదర్శి పసునూరి రమేశ్, సభ్యులు లక్ష్మణ్, రాజు, సుధాకర్, ప్రతాప్, రమేశ్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు ప్రతిష్ఠించాలని ఇన్‌చార్జి ఎంపీపీ రాజేంద్రప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో రవిబాబు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నంలో..

రాయికల్: మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు మాట్లాడుతూ, మట్టి గణపతి ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కమిషనర్ సంతోష్‌కుమార్, మేనేజర్ వెంకట్ పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజించాలి

ధర్మపురి : మట్టి వినాయకులను పూజించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మట్టి విగ్రహాలను పంపిణీ చేసారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న, ఎంపీపీ చిట్టిబాబు, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, మున్సిపల్ కమిషనర్ రమేశ్, కౌన్సిలర్లు తదితరులున్నారు.

కోరుట్ల: పట్టణంలోని మున్సిపల్, లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో మట్టి వినాయాకులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్‌అన్నం లావణ్య, వైస్ చైర్మన్ పవన్, కౌన్సిలర్లు, టీపీవో ప్రవీణ్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్, కార్యదర్శి మహేందర్, రమ్య, ప్రేమలత, కౌన్సిలర్ ఆడెపు కమల, పోతని ప్రవీణ్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

కొండగట్టు: మండల కేంద్రంలో మట్టి గణపతులను మండల సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి


పెగడపల్లి : కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మల్యాల: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో అంగన్‌వాడీల దీక్షా శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలను రెగ్యులరైజ్ చేసి, కనీసం వేతనం రూ.26వేలుగా ప్రకటించాలన్నారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు కటుకం రజిత మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదన్నారు. అంగన్‌వాడీ టీచర్లు మధుమతి, శోభ, భవాని, స్వప్న, మమత, శారద, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తుల మండలకేంద్రంలో సమ్మె చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరమయ్యే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు చెరుకు పార్వతమ్మ, రోజా, లావణ్య, పద్మ, రాధ, ఉమాదేవి, సుజాత, గోదావరి, బుజ్జమ్మ పాల్గొన్నారు.

పెగడపల్లి: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె ఆదివారం కూడా కొనసాగింది. అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా సమ్మె శిబిరానికి తరలివెళ్లారు. కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని వారు స్పష్టంచేశారు.